రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

పిబ్రవరి 12, 2014

# కేంద్ర నిర్ణయాన్ని ఒక రాష్ట్ర ప్రభుత్వం పరిశోధించ వచ్చా?

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

సంయుక్త పాలనా విధానం భారత రాజ్యాంగం యొక్క మౌళిక రూపానికి సంబంధించిన విషయం. అందువలన వాటికి సవరణలు సాధ్యంకావు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిదులు స్పష్టంగా పేర్కొనబడి ఉన్నాయి. ఆ విషయంలో ఎటువంటి సందేహాలకూ తావులేదు.

సాధారణంగా, ఎప్పుడైనా సంయుక్త పాలనా పద్ధతికి భంగం జరిగితే దానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని అనుమానించాల్సి వస్తుంది. కేంద్రం, దాని యంత్రాంగం దారా సాధారణంగా ఒక రాష్ట్రంలో జరిగే విషయాలను పరిశోధించజాలదు. పరిస్థితులు చేయిజారే సమయంలో అది సలహా ఇస్తుంది లేక రాజ్యాంగ యంత్రాంగం పూర్తిగా దెబ్బతిన్నప్పుడు, అది ఆర్టికల్ 356ను ప్రవేశ పెట్టవచ్చు. సి.బి.ఐ. రాష్ట్ర ప్రభుత్వోద్యోగిని పరిశోధించే అధికారానికి పరిమితులున్నాయి, అంటే వాటిని రాష్ట్ర ప్రభుత్వం యొక్క అనుమతితోనో లేక హై కోర్టులుగానీ లేక సుప్రీం కోర్టుగానీ సి.బి.ఐ.ని పరిశోధన చేయమని ఆదేసిస్తే మాత్రమే అది సాధ్యం.

అందువలన, ఢిల్లీలో నిన్న జరిగిన పరిణామం వ్యాఖ్యానించ దగినది. నా వ్యాఖ్య ప్రకృతిసిద్ధమైన గాసు ధరను నిర్ణయించే ప్రక్రియ సరైనదా, కాదా అనే విషయం గురించికాదు. బాధితులు ఈ విషయాన్ని పార్లమెంటులో రేకేత్తించవచ్చు, కేంద్రం నుండి ప్రత్యక్షంగానో, లేక న్యాయస్థానం చొరవతోనో పరిశోధనను కోరిఉండవచ్చు. ఇప్పుడున్న వివాదం ఏమిటంటే, ఒక రాష్ట్ర ప్రభుత్వం, దాని నేర పరిశోధక శాఖ ద్వారా, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పరిశోదించవచ్చా?

ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీని కూడా కలిగిన కేంద్ర పాలిత ప్రాంతం. ఢిల్లీ యొక్క శాసన, యంత్రాంగ పరుదులను ఆర్టికల్ 239ఎ.ఎ. లో పేర్కొన్నారు. ఏడవ షెడ్యూలులోని రాష్ట్ర జాబితాలోని ఒకటి, రెండు, 18వ అంశాలు ఢిల్లీకి వర్తించవు. ఒకటవ అంశం ప్రజా శాంతిని గురించి, రెండవది పోలీసులను గురించి, 18వ అంశం భూమిని గురించి ఉన్నాయి. అలా, ప్రజా శాంతి, పోలీసు యంత్రాంగం ఇప్పుడు ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీ పరిదిలో లేవు. నిర్వహణ అధికారాలు శాసన అధికారాల నుండి పుడుతాయి. అందువలన, ఢిల్లీ ప్రభుత్వానికి పోలీసు అధికారాలు లేవు. అందువలన ఢిల్లీ ప్రభుత్వ అవినీతి వ్యతిరేక శాఖకు ఎటువంటి బాధ్యతలు

నిర్వర్తిస్తున్నది? అవినీతి వ్యతిరేక శాఖ ఢిల్లీ ప్రభుత్వం యొక్క విజిలెన్సు డిరెక్టరేటులో భాగంగా ఉన్నది. క్లుప్తంగా దాని సారాంశం ఏమిటంటే, దాని బాధ్యత ఒక విజిలెన్సు కార్యక్రమంకు సంబంధించినది మాత్రమే. విజిలెన్సు కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ ప్రభుత్వంలోని తప్పుచేసిన ప్రభుత్వోద్యోగి, లేక శాఖలపై పరిశోధించేందుకు దానికి అధికారాలు ఉన్నాయి. అలా, ఢిల్లీ ప్రభుత్వంలోని విజిలెన్సు డైరెక్టరేటులో లేక అవినీతి వ్యతిరేక శాఖలో భాగంగా, ఢిల్లీ ప్రాంతములో ఎదురులేని పోలీసు అధికారాలను కలిగిఉండడం అంటే, రాష్ట్ర జాబితాలోని రెండవ అంశాన్ని ఢిల్లీకి వర్తించినట్టు అవుతుంది. కానీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 239ఎ.ఎ. దానిని ప్రత్యేకముగా నిరోధించింది. అంతేగాకుండా అటువంటి అధికారం, జాతీయ రాజధాని ప్రాంతములో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి సమానముగా రాష్ట్రానికి కూడా ఆ అధికారం ఉన్నట్టే. అలాగే కేంద్ర ప్రభుత్వం దాని విజిలెన్సు పరిదిలోను, ఢిల్లీ ప్రభుత్వ విజిలెన్సు పరిదిలోను సమాంతరంగా ఉంటుంది. దాని ప్రకారం, ప్రధాన మంత్రి నుండి క్యాబినెట్ సెక్రటరీ. ఇతర ప్రభుత్వోద్యోగుల వరకు అందరూ రాష్ట్ర ప్రభుత్వ పరిదిలోకి వస్తారు. ఈ పోలీసు అధికారాలు ఉన్నది అనడమే సందేహం. కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వ పరిదిలోకి తీసుకురావడం అనేది రాజ్యాంగపరంగా వికృతం. అది సంయుక్త పరిపాలనా విధానాలను తలక్రిందులు చేసి ఉల్లంఘించడం లాంటిది. రాజ్యాంగాన్ని మనసా, వాచా పాటించదానికి కొంత ఓర్పు, పెద్దమనిషి తరహా అవసరం. సాహసోపేతమైన చర్యలతో రాజ్యాంగ సంస్థలను కాపాడలేము. దీనికి వ్యతిరేకమైన న్యాయ అభిపప్రాయాన్ని నేను శంకిస్తున్నాను.

జాయింటు సెక్రటరీ, ఆ పై స్థాయి ప్రభుత్వోద్యోగులకు వర్తించే 'ఒక్క అంశం ఆదేశం' ఏమిటంటే పరిశోధనలు చేసే ముందు కేంద్ర ప్రభుత్వ ఆమోదం అవసరం, అని. అయితే దీనికి చట్టబద్ధమైన మద్దతు లేదంటూ ఈ అంశాన్ని సుప్రీం కోర్టు కొట్టేసింది. దానికి శాసన బలాన్ని చేకూర్చినప్పటికీ దానిని సుప్రీం కోర్టులో సవాలు చేస్తున్నారు. ఆ వివాదాస్పదమైన 'ఒక్క అంశం ఆదేశం' యొక్క హేతుకం ఏమిటంటే శాంతి భద్రతలు, పోలీసు భద్రత అనేవి రాష్ట్ర పరిదిలోనివి, అని. రాష్ట్ర పోలీసు సబ్-ఇన్స్పెక్టర్ ప్రధాన మంత్రినిగానీ, క్యాబినెట్ సేక్రటరీని గానీ పరిశోధనచేయాలంటే పరిస్తితి ఏమిటి? ఈ అధికారాన్ని రాజకీయంగా కూడా దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నది. అటువంటి పరిశోధనను చేపట్టేందుకు కూడా కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. 'ఒక్క అంశం ఆదేశం' అనే అంశాన్ని విమర్శిస్తున్నారు. ఢిల్లీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యొక్క నిర్ణయాన్ని పరిసోదించాలసే చర్యకుగల మూలం ఈ 'ఒక్క అంశం ఆదేశం' అనే అంశంలోనే ఉన్నది. ఎ.ఎ.పి. ప్రభుత్వం తెలుసుకోవలసింది ఏమిటంటే ఉద్రేకం, సాహసోపేతం అనేవి అత్యుత్తమమైన రాజ్యాంగ సాంప్రదాయాలను నెలకొల్పజాలవు.

★★★★★